www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 13 నవంబర్ 2022

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



ఆర్‌బికెను పరిశీలించిన ప్రత్యేక అధికారి

ప్రజాశక్తి-రామచంద్రపురం

జగన్నాయకుల పాలెంలో గల రైతు భరోసా కేంద్రాన్ని స్పెషల్ డిఎల్‌డిఒ విజయ థామస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ అసిస్టెంట్, కస్టోడియల్ ఆఫీసర్, టిఎ వాలంటీర్లు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉండాలని ప్రతి రైతుకు మద్దతు ధర తెలియజేయాలన్నారు. రైతుల ధాన్యం రైతు భరోసా కేంద్రం ద్వారానే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వరి నమూనాను చెక్ చేశారు. కార్యక్రమంలో సెక్రెటరీ పిల్లి త్రినాథ్ విలేజ్ సలహా మండలి చైర్మన్ సాదే రాజేష్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న థామస్

పాడి రైతులకు ఎండుగడ్డి కొరత

- భారంగా పశుషోషణ
- ట్రాక్టర్ గడ్డి రూ.15 వేలు
- తీవ్ర సంక్షోభంలో పాడిపరిశ్రమ

ప్రజాశక్తి -అమలాపురం

పాడి రైతులను ఎండుగడ్డి కొరత తీవ్రంగా వేధిస్తుంది. రైతులు ఆధునికీకరణ పేరుతో యంత్రాల సాయంతో వ్యవసాయం చేయడం వలన వ్యవసాయ కార్మికులు, కూలీలకు పనులు లేక జీవనోపాధి కోల్పోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ యాంత్రికరణ వ్యవసాయంతో ఇప్పుడు మూగజీవాలపై కూడ తీవ్ర ప్రభావం చూపుతోంది. వరి కోతలు కూలీలతో కోయకుండా కోత యంత్రాలతో కోయడం వల్ల ఎండు గడ్డి దొరక చిన్న, సన్నకారు రైతులు పాడి పశువులను అయిన కాడికి అమ్ముకోవాల్సి వస్తోంది. జిల్లాలో ఇప్పటికే ఖరీఫ్ పంటకు సంబంధించిన వరి కోతలు ప్రారంభమయ్యాయి. గడిచిన రెండు, మూడేళ్ల నుంచి ఖరీఫ్ సీజన్లో సంభవించిన వరుస తుఫానులతో పంట చేతికి అందిన సమయంలో పంట పూర్తిగా నేలమట్టమైన సంగతి తెలిసిందే. రైతు ధాన్యం ఒబ్బిడి చేసుకోవడం అటుంచి కనీసం పశువులకు పశుగ్రాసం కూడా లేకుండా పోయింది. దీనికి తోడు వ్యవసాయం యాంత్రీకరణ పేరుతో వరి కోత యంత్రాలతో కోయడంతో పశువులకు పశుగ్రాసం దొరకక చిన్న, సన్న కారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశు పోషణలో అధిక పాల దిగుబడికి మెరుగైన దాణాగా ప్రసిద్ధిగాంచిన ఎండు గడ్డి సామాన్య పాడి రైతులకు నేడు అందని ద్రాక్షగానే మారింది. రైతులు తమ వ్యవసాయ ఖర్చులు తగ్గించుకొనే క్రమంలో వరి కోత యంత్రాలను రైతులు వినియో గించడంతో ఆ గడ్డిని పశువుల దాణాగా పనికిరాకుండా నిరుపయోగంగా మారుతుంది. దీనికి రైతులు మెట్ట ప్రాంతం నుండి ఎకరా గడ్డి రూ.10వేలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనికి తోడు రవాణా దిగుమతి ఎగుమతి కూలీలతో కలిపి అదనంగా మరో రూ.5వేలు రైతులకు భారం అవుతోంది. దీంతో సన్న, చిన్న కారు రైతులు పశుగ్రాసం కొరతతో పశుపోష
.న నిర్వహించలేక తమ పశువులను అమ్ముకుంటున్నారు. ఖరీఫ్ సీజన్లో లభించిన వట్టి గడ్డికి అధిక డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే రబీ సీజన్ తో
పోల్చితే ఖరీఫ్ పంటకి పురుగు మందులు వాడటం చాల తక్కువగా వినియోగిస్తారు. ప్రతి ఏటా వరుసగా ఖరీఫ్ సీజన్ లో వరుస తుఫానులు సంభవించడంతో పాటు వరి కోత పూర్తిగా యంత్రాల సాయంతో వ్యవసాయం చేయడం వలన ఈ ఎండు గడ్డి సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. చిన్న, సన్న కారు పాడి రైతులు తమ పశువులకు అధిక ధర వెక్కించి ఎండు గడ్డి కొనలేకపోవడంతో వరి కోత యంత్రాలతో కోసిన పొలాలకు వెళ్లి ముక్కలు ముక్కలు గా పోయిన ఆ ఎండు గడ్డినే సేకరిస్తున్నారు. మరి కొంత మంది రైతులు పశుగ్రాసం కొరతతో తమ పశువులను పోషణ చేయలేక పశువులను అమ్మివేస్తున్నారు. దీంతో పాడి పరిశ్రమ పై పశుగ్రాసం కొరత ప్రభావం తీవ్రంగా పడింది.



పరామర్శిస్తున్న శ్రేయోభిలాషులు

ట్రాక్టర్‌పై తరలిస్తున్న ఎండుగడ్డి



వరి కోతల్లో యంత్రాలను వినియోగిస్తున్న దృశ్యం

పశువులను అమ్మేశాను



మా కుటుంబం వ్యవసాయంతో పాటు పశువుల పోషణ ద్వారా అదనపు ఆదాయం పొందేవారము. ప్రస్తుతం ఎండు గడ్డి కొరత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితులలో పశువులను పోషించాలంటే చాల కష్టం. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధారణ రైతు రెండు పశువులను పోషించాలంటే సాధ్యం కాదు. వేరే దారి లేక పశువులన్నింటిని అమ్మేశాను.

-ఎన్. సత్యనారాయణ, పాడి రైతు, అమలాపురం



అమలాపురం గడియారం స్తంభం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

మోడీ పర్యటనపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి -అమలాపురం

విశాఖలో ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్థంభం సెంటర్ వద్ద శనివారం నాయకులు ధర్నా చేసి నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో రాష్ట్రానికి వచ్చిన నరేంద్ర మోడీ, రాజధాని నిర్మాణానికి, చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి ఇచ్చి తెలుగు ప్రజల్ని అవమానించారన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, ప్రాణ త్యాగంతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్‌ని, విదేశీకంపెనీలకు అప్పజెప్పడానికి వస్తున్నారని చెప్పారు. 640 రోజుల నుంచి విశాఖ స్టీల్ కార్మికులు శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నారని అన్నారు. అయితే వైసిపీ ప్రభుత్వం మద్దతిచ్చి, రాష్ట్రానికి ద్రోహం చేసిన మోడీ కోసం శుక్రవారం పోలీసుల చేత శిబిరాన్ని ధ్వంసం చేసి, కార్మిక నాయకులను, కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండించారు. తక్షణం వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని ద్రోహం చేసిన మోడీని ప్రశ్నించే ధైర్యం లేక, కేసుల మాఫీ కోసం, వైసిపి, టిడిపి, ప్రశ్నించే, జనసేన, పార్టీలు ఆంధ్ర ప్రజల్ని వంచించి మోసం చేస్తున్నాయని విమర్శించారు. దీనికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రజలు, మేధావులు, ఆలోచించాలని, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి వ్యతిరేకంగా వామపక్షలు చేసే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమైక్య రాష్ట్రం కోసం, విశాలాంధ్రలో ప్రజారాజ్యం, కోసం, నిలబడిన ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనన్నారు. ఎపికి ద్రోహం చేసినందుకు, విశాఖ వస్తున్న సందర్భంగా, విశాఖ కార్మికులను అక్రమ అరెస్టుకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నరేంద్ర మోడీ గో బ్యాక్, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, విభజన చట్టం హామీలను అమలు చేయాలని, ప్రత్యేక హోదా ఇవ్వాలని, కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలని, వెనుకబడిన ప్రాంత ప్యాకేజీ ఇవ్వాలని, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, పోలవరం నిర్మాణానికి నిర్వాసితులకు నిధులు ఇవ్వాలని సిపిఎం నాయకులు నినా దాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కె.కష్ణవేణి, పి.వసంతకుమార్, దోనిపాటి సత్యనారాయణ, కె.శంకర్, టి.నాగవరలక్ష్మి, రాణి, సుజాత, దైవవాణి, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

%ూాఎజూ% 2 అమలాపురంలో నిరశన తెలుపుతున్న సీపీఎం నేతలు

మోడీ గో బ్యాక్ అంటూ నిరసన

రామచంద్రపురం మోడీ గో బ్యాక్ అంటూ ప్రధానికి వ్యతిరేకంగా రామచంద్రపురంలో శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రామచంద్రపురంలో మోడీ గో బ్యాక్ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని నినాదాలు చేశారు. అదేవిధంగా ఎపికి ప్రత్యేక హోదా కల్పించకుండా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ వాడికి అమ్మడాన్ని నిరసించారు. తెలుగు రాష్ట్రాల్లో పర్యటనను ఎద్దేవా చేశారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమములో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, మండల నాయకురాలు ఎం.దుర్గా తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో సిఐటియు నాయకుల నిరసన

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం

సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.11 లక్షల 53 వేల చెక్కులను రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ పంపిణీ చేశారు.. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు నియోజకవర్గంలో 4గురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 11 లక్షల 53 వేలు మంజూరయ్యాయి. వాటిని రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంల నలుగురికి ఆయన చెక్కులను అందచేశారు

అన్నదాన నిధికి విరాళం

ప్రజాశక్తి -అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి కాకినాడకు చెందిన మంచిరాజు లక్ష్మీపతి, సూర్యకాంతి దంపతులు శనివారం విరాళముగా రూ.1,00,002 విరాళం ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు. ముందుగా వీరు స్వామి వారిని దర్శించుకున్నారుఎ. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటమును బహూకరిచారు.

నివాసయోగ్యంగా లేని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

నివాసయోగ్యంగా లేని ప్రదేశాల్లో పేదలకు వైసిపి ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించిందని జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిలు వాసంశెట్టి కుమార్, మద్ద చంటిబాబు ఆరోపించారు. శనివారం పి. గన్నవరం నియోజకవర్గంలోని మామిడికుదురు మండలం లూటుకుర్రు, పాశర్లపూడి లంక, పి.గన్నవరం మండలం నాగులలంక గ్రామాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు జగనన్న ఇళు –పేదల కన్నీళ్లు అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మామిడికుదురు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎప్పుడో పెట్టాం.. కావాలనే ఎవరో హ్యాక్ చేశారని చెప్పండయ్యా..!!

ప్రజాసంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన అందిస్తున్నారని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. వాకలగరువులో శనివారం గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామశాఖ అధ్యక్షులు వాకపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ నిర్వహించారు. రజకపేట , అరుంధతి పేటలలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్లు, మరమ్మత్తులు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిస్కరించాలని ఆయా ప్రాంత వాసులు ఎంఎల్‌ఎకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కరిస్తామని అన్నారు. జనం మెచ్చిన పాలన సిఎం జగన్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలును ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు అమలు చేసే ఆలోచన హర్షణీయమన్నారు. జెడ్‌పిటిసి సభ్యుడు భూపతి వరలక్ష్మి లక్ష్మీపతి మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్లు వ్యవస్థల్లో ప్రజల ముంగిటకే సేవలందిస్తున్నారన్నారు. వైస్ ఎంపిపి నేతల నాగరాజు, ఎస్.భార్గవి రాము, స్థానిక సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి కాశీ విశ్వ నాథ్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, సొసైటీ చైర్ పర్సన్ కె.కోటబాబు, సొసైటీ పర్సన్ చప్పిడి రాజు, జిల్లా వ్యవసాయ సభ్యులు బొంతు రాజేంద్ర, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



రజకపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ

మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడధ్యేయమని టేకి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎ. బెనర్జీ అన్నారు. బ్రాంచి కార్యాలయంలో బ్యాంక్ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆయనర మాట్లాడుతూ డిపాజిట్‌పై 599 రోజులకు 7 శాతం వడ్డీని ఇస్తున్నట్టు తెలిపారు. తక్కువ వడ్డీకి బంగా రంపై రుణాలని స్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్రాంచి సబ్ మేనేజర్ పి.వాసు, క్యాషియర్ కెఎస్ఎస్ శ్రీనివాస్, గోల్డ్‌లోన్ విభాగం సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని దర్శించుకున్న ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్

ప్రజాశక్తి -రామచంద్రపురం

ఎపిప్రభుత్వం ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ ఐలాపురం రాజు కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామి, మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి తారకేశ్వరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందుకున్నారు.



చిన్నారులు సాధించిన వరల్డ్ రికార్డుల ప్రశంసా పత్రాలు

వరల్డ్ రికార్డ్స్‌లో చిన్నారులకు స్థానం

ప్రజాశక్తి -ఆత్రేయపురం

ర్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదుగర్ మాయ ఇ బడి చిన్నారులు అక్షర చిత్ర కళ, మ్యాజిక్ రంగాలలో విశేష ప్రతిభ చూపి రెండు అంశాలలో ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించినట్లు నిర్వాహకుడు చింత శ్యామ్ జాదూగర్ తెలిపారు. స్థానిక మ్యాజిక్ హౌస్ నందు శనివారం ఆయన విలేకరలతో మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా తన దగ్గర ఉచిత శిక్షణ పొందిన వాడపల్లి హై స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న వై. వీరేంద్ర పవన్ 'భారత రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము' అనే తెలుగు అక్షరాలలో తెలుగు భాషల గొప్ప తనాన్ని తెలియపరుస్తూ రాష్ట్ర పతి ద్రౌపతి ముర్ము అక్షర చిత్ర పటాన్ని గీసినందుకు, తన రెండు న్నర ఏళ్ల మనవడు రుషిత్ 'హర్ ఘర్ తిరంగ్ ' ప్రచారంలో భాగంగా అన్ని మతాలు సమానమే అంటూ ఇంద్రజాల ప్రదర్శన చేశాడన్నారు. అనంతరం వివిధ మత పెద్దలు, దేశ నాయకుల వేష ధారణ లో అన్ని మతాల వారికీ జాతీయ జెండాలు పంచి పెట్టినందుకు శనివారం చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్.. రికార్డ్స్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ తుర్ల పాటి నుండి మెయిల్ ద్వారా వచ్చిందన్నారు. ఈ అరుదైన రికార్డు లను చిన్నారులకు అందుకున్నారని ఆయన పేర్కొన్నారు

ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు

చింత కోటమ్మ సూర్య ప్రకాష్ రావు ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. శనివారం మలికిపురం మండలం లక్కవరంలో చింతా కోటమ్మ సూర్యప్రకాష్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వద్ధులకు సహాయార్థం ఏర్పాటుచేసిన రగ్గులను ఓల్డేజ్ హోమ్ లో వద్ధులకు పంపిణీ చేశారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దానగుణం కలిగి, సమాజంలో మరొకరికి సహాయం అందించాలని అన్నారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్‌నకు ప్రముఖుల పరామర్శ

ప్రజాశక్తి -అమలాపురం

రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్‌ని శనివారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అమలాపురంలో కలిసి కాటన్ అతిథి గహంలో కలిసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నరు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్లకు ప్రత్యేకంగా అభినందించారు.ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని అమలాపురానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్‌ని అమలాపురం ఎంపీ చింతా అనురాధ శనివాంం అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాలపై చర్చించారు. **అమలాపురం రూరల్** ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం అమలాపురం వచ్చిన మంత్రి పినిపే విశ్వరూప్‌ను శనివారం రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ (కుర్ని కరికాలభక్త కార్పొరేషన్) కరెళ్ల రమేష్ బాబు, అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, వైసిపి నాయకుడు మామిళ్లపల్లి ఫణి కుమార్, కిషోర్, నవీన్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని తన ఆరోగ్యం గురించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్



పరామర్శిస్తున్న శ్రేయోభిలాషులు

రెండో పంటకు రైతులు సన్నద్ధమవ్వాలి

ప్రజాశక్తి -రామచంద్రపురం

రైతులు దాళ్వాకు సన్నద్ధమవ్వాలని వ్యవసాయ శాఖ మండలి చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ పిలుపు నిచ్చారు. కె.గంగవరం మండల కార్యాలయంలో వ్యవసాయ శాఖసలహా మండలి సమావేశం నిర్వహించారు. సూర్య నారాయణ మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను ఆర్‌బికెలో సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలన్నారు. దీంతో పాటుగా రైతులకు పురుగుమందులు పిచికారీ చేసుకునేందుకు చార్జింగ్ స్ప్రేయర్లను సిద్ధంగా ఉంచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బలుసు రవి, జిల్లా వ్యవసాయ శాఖ సభ్యులు బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ

'ఉపాధి'లో అవకతవకలపై చర్యలు తప్పవు

ప్రజాశక్తి-మండపేట

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో అవకతవకలపై చర్యలు తప్పవని ఎంపిపి ఉండమట్ల వాసు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం మండల అభివద్ధి అధికారి ఐదం రాజు అధ్యక్షతన జరిగింది. మండలంలోని 12 గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధి చట్టంలో పనులను డిఆర్‌పిలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలికి మస్తరు ఎలా వేయాలో కూడా కొందరికి తెలియడంలేదన్నారు. మండపేట మండలంలోని ఉపాధి సిబ్బందిపై పర్యవేక్షణ కొరబడిందన్నారు. మొక్కలు, కొలతలు, భవనాల నిర్మాణం, మస్తరు వేయకుండానే కూలి చెల్లింపు తదితర పనుల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ బి.దాసు, జిల్లా విజిలెన్స్ అధికారి కె. భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

మూడు లంక గ్రామాలలో వరద బాధిత నిరాశ్రయులకు శనివారం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పెదపట్నంలంక లో 135 మందికి బి.దొడ్డవరం లో 60 మందికి, అప్పనపల్లి లో 70 మందికి చైర్మన్ డిల్లీ నారాయణ, వైస్ చైర్మన్ పిన్నం రాజు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో అయా గ్రామాలలో సర్పంచ్ సుదరనీడి రాజేష్ కుమార్, చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం, గెడ్డం మంగా లక్ష్మి ల చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంపన బుజ్జిరాజు, నల్లా కిరణ్ ప్రసాద్, నేతలనాని,ఎంపిటిసి లు కొమ్ముల జంగమయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెదపట్నంలంక లో బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలంక హైస్కూల్లో శరత్ చంద్ర ఫౌండేషన్(హైదరాబాదు) మెరిట్ విద్యార్థులకు శనివారం రూ.20 వేల నగదు బహుమతులు అందజేసినట్లు హెచ్ఎం ఎం.వెంకన్న బాబు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ కొమ్ముల రాణి శ్రీనివాస్ దంపతులు గిడుగు వరలక్ష్మి (10వ తరగతి) రూ.5 వేలు, 9 నుంచి 5 వ తరగతి వరకూ ప్రథమ శ్రేణి విద్యార్థులు ఐదుగురుకి రూ.600 వంతున రూ.3 వేలు, ద్వితీయ శ్రేణి విద్యార్థులు ఐదుగురు కి రూ.500 వంతున రూ.2,500 నగదు బహుమతులు అందజేశార. కార్యక్రమంలో సర్పంచ్ సుందరనీడి రాజేష్ కుమార్, ఎంపిటిసి సభ్యుడు కొమ్ముల జంగమయ్య, పిఎమ్ సి చైర్మన్ గిడుగు విజయ నారాయణ, కొమ్ముల తాతాజీ,స్వప్న జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లతో కేసుల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

లోక్ అదాలత్‌లతో కేసుల సత్వర పరిష్కారం అవుతాయనిసివిల్ కోర్టు జడ్జి దీపా దైవ కప అన్నారు. జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణంలో శనివారం లీగల్ సర్వీసెస్ అథారిటీస్ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ ను జడ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయవాదులు, కక్ష్యదారులతో కలిసి కోర్ట్ నుంచి ఆలమూరు బస్టాండ్ వరకు చట్టాలపై బైక్ ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్ష్యదారుల రాజీ మార్గానికి జాతీయ లోక్ అదాలత్ పరిపూర్ణ వేదికగా రూపొందించబడిందని, తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరూ చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశమంతటా నిర్దిష్ట అంశాలపై ప్రతినెల లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. న్యాయవాదులను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వాళ్ళకి ఉచితంగా న్యాయవాదులను నియమిస్తామన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించడం కోసం ఒకేరోజు నిర్వహిస్తారని, రాజీపడదగిన వారు కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇలా రాజీ పడితే ఇరుపక్షాలు గెలుస్తారని, ఎటువంటి కక్షలకు తావుండదన్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. కార్యక్రమంలో మండపేట రూరల్ సిఐ పెద్దిరెడ్డి శివ గణేష్, ఎస్ఐ ఎస్.శివప్రసాద్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఆలమూరు స్థానిక సివిల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి దీపా దైవ కప ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1297 కేసులు పరిష్కరించారు. అలాగే వీటి నుంచి అపరాధ రుసుం క్రింద రూ.25,81,550 వసూలు చేశారు.

విషాదం.. కలకలం..



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తాడేపల్లిగూడెంలోని కడియద్ద బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటన ఉమ్మడి జిల్లాలో పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. జగ్గంపేట, నల్లజర్ల మండలాల్లో రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాల నుంచి కొందరు బాణాసంచా తయారీ కర్మాగారంలో అక్కడికి ఉపాధి కోసం వెళ్లారు. గంధకం, పొటాష్, సురేకారం అధికంగా నిల్వ ఉంచడంతో భారీ విస్ఫోటనం జరగడంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఉపాధి కోసం పొట్టచేత పట్టుకుని వెళ్లిన కూలీలు అగ్నికీలలకు ఆహుతై మృత్యువాత పడ్డారు. కేవలం 15 కేజీల మేర పేలుడు పదార్థం మాత్రమే తయారు చేసేందుకు అనుమతి పొందినప్పటికీ తయారీ కేంద్రం యజమాని 100 కేజీలకు పైగా పేలుడు పదార్థం తయారు చేస్తుండగా ఈ సంఘటన సంభవించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. రాత్రి వేళ జరిగిన ఈ పేలుడు ధాటికి శరీర భాగాలు ఎగిరి 300 మీటర్ల అవతల పడినట్లు తెలుస్తోంది. తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తయారీ కేంద్రాల వద్ద కనీస రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉందని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు బాణా సంచా తయారీ కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమహేంద్రవరంలో బ్లేడ్ బ్యాచ్ కలకలం

రాజమహేంద్రవరంలో ఓ యువకుడిపై బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులు దాడి చేసి నగదు, సెల్‌ఫోన్ పట్టుకుపోయారు. ప్రతిఘటించిన యువకుడిపై ఇనుపరాడ్డుతో దాడి చేసి గాయపర్చిన ఘటనతో నగరం ఉలిక్కిపడింది. నగరంలోని సీతంపేటకు చెందిన మోకాస్ ఎం.లక్ష్మణ్ బుధవారం రాత్రి సెకండ్ షో సినిమాకు నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా అతన్ని వెంబడించి సెల్ ఫోన్, నగదు లాక్కుని బ్లేడ్ బ్యాచ్ ముఠా పరారైనట్లు వార్త దావానలంలా వ్యాపించింది. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు స్పందించి పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని పలువురు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గతంలోనూ ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో ఈ వార్త మరింత కలవరానికి గురి చేసింది. ఈ సంఘటనలో పోలీసులు స్పందించిన తీరు భిన్నంగా ఉంది. థియేటర్లో సినిమాకు వెళ్లి, తిరిగి వస్తున్న సమయంలో అన్నపూర్ణ ఆసుపత్రి సమీపంలో ద్విచక్ర వాహనం నుంచి కింద పడిపోగా ముఖం, నోటికి తీవ్ర గాయాలైనట్లు ప్రకటనలో తెలిపారు. అయితే ప్రజలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైలు ప్రయాణికుల నిరీక్షణ

గూడ్స్ రైలు ప్రమాదం నేపథ్యంలో జిల్లా మీదుగా వెళ్లే రైళ్ల రద్దు ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా మీదుగా వెళ్లే 9 రైళ్లు పూర్తిగా రద్దు చేయగా మరో 3 పాక్షికంగా రద్దుచేశారు. అనంతరం విజయవాడ నుంచి రైల్వే ఉన్నతాధికారులు హుటాహుటిన చర్యలు చేపట్టడంతో 7 గంటల అనంతరం రైళ్ల సర్వీసులను పునరుద్ధరించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కాకినాడ, రాజమహేంద్రవరం జిల్లాల నుంచి ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు ప్రతి రోజు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రైళ్ల సర్వీసులు రద్దు చేయడంతో జిల్లాల్లోని బస్టాండ్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. బస్సులు కిటకిటలాడాయి. ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టు బస్సు సర్వీసులు అందుబాటులో లేకపోవటంతో అత్యధిక మంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. అదనపు ఛార్జీలు వెచ్చించి తమ గమ్య స్థానాలకు చేరుకున్నట్లు వాపోయారు. మరో వైపు రైల్వే స్టేషన్లలో సైతం తీవ్ర రద్దీ నెలకొంది. సర్వీసులు పునరుద్ధరణ అనంతరం సాధారణ స్థితి నెలకొంది.

ప్రధాని మోడీ రాకపై జిల్లాలో నిరసనల సెగ

ప్రధాని మోడీ రాకపై నిరసనలు మిన్నంటాయి. అభివృద్ధి కార్యక్రమ శంకుస్థాపనకు ప్రధాని నరేంద్ర మోడీ శనివారం విశాఖ చేరుకుని బహిరంగ సభ నిర్వహించిన విషయం విదితమే. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలుకు నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని రాక నేపథ్యంలో ప్రభుత్వ ఖజానా సొమ్ము వెచ్చించటం, లక్షలాది మంది ప్రజలను సభకు తరలించేలా ఏర్పాట్లు చేయటం పలు విమర్శలకు దారి తీసింది. ప్రభుత్వ తీరును ఎండగట్టడంతో పాటు రాష్ట్రానికి మోడీ మొండి చేయి చూపించారంటూ సిపిఎం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు చేపట్టారు. సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు వ్యక్తం చేశారు.


సాయం అందిస్తున్న శివన్నారాయణ

వ్యాధిగ్రస్తునికి కుదుపూడి సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉప్పంగల గ్రామంలో చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన ముడికి అమీర్ కుమార్‌కు వైసిపి రాష్ట్ర నాయకులు కుదుపూడి శివన్నారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రూ.20 వేల నగదు సాయం అందజేసి శివన్నారాయణ తన మానవత్వాన్ని చాటారు. రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అమీర్ కుమార్ కిడ్నీ మార్పిడి నిమిత్తం కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అమీర్ కుమార్ తల్లి నూకరత్నం కుమారుడికి కిడ్నీ దానం చేస్తున్నారు. ఈ శస్త్ర చికిత్సకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. తన కుమారుడు అమీర్ కుమార్ ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని, కిడ్నీ పాడవడంతో ఉపాధి కోల్పోయాడని, దీంతో తమ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తండ్రి బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి బాధితుని ఆదుకోవాలని శివన్నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దడాల సువర్ణలత, కుదుపూడి శ్రీనివాస్, ఉప్పొంగల గ్రామ పెద్ద జి.బాలకృష్ణ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

హౌసింగ్ జనసేన పోరాటం

ప్రజాశక్తి-పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ద్వారా చేపట్టిన కాలనీలు, ఇళ్ల నిర్మాణాల అక్రమాలపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పరిశీలన జరిపి పోరాటం చేస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పార్టీ నాయకులు చిటికెల నారాయణమూర్తి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దాపురం పట్టణ పరిధిలో గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు నేటికీ గహాలు అప్పగించకపోవడం అన్యాయమన్నారు. 3312 మంది గృహ లబ్ధిదారుల్లో 600 మందికి తాళాలు ఇచ్చామని, 100 కుటుంబాలు కాపురం ఉంటున్నాయని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. అధిక వడ్డీలకు అప్పుచేసి తమ వాటా సొమ్ము చెల్లించిన లబ్ధిదారులు అప్పులకు వడ్డీలు చెల్లించలేక, అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వారి గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. తూర్పు పాకలు, కాండ్రకోట తదితర 10 గ్రామాల ప్రజలకు 12 కిలోమీటర్ల దూరంలోని రామేశంపేట వద్ద స్థలాలు ఇచ్చారన్నారు. చదలాడ, గోరింట తదితర గ్రామాల ప్రజలకు వడ్లమూరులో స్థలాలు ఇచ్చారన్నారు. తమ స్వగ్రామాల్లో పనులు చేసుకునే లబ్ధిదారులు మరో గ్రామంలో నివాసం ఎలా ఉంటారన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సుంకర కృష్ణవేణి, కటారి శ్రీను, చిటికెల నారాయణమూర్తి, ఒబిలిశెట్టి గణేష్, పిట్టా జానకి రామయ్య, సరోజ వాసు, రాజన్న, నాగబాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


మత్స్యకారులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

మెరైన్ పోలీసుల అదుపులో శ్రీలంక మత్స్యకారులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చేపల వేటగా కొనసాగిస్తూ అనుకోకుండా శ్రీలంకకు చెందిన 11 మంది మత్స్యకారులు భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించినట్లు కాకినాడ వాకలపూడి చెందిన మెరైన్ సిఐ సుమంత్ తెలిపారు. రెండు బోట్లలో చేపల వేట కొనసాగిస్తున్న వీరిని కోస్ట్ గార్డ్ సిబ్బంది గుర్తించారు. వీరిని పట్టుకుని మెరైన్ పోలీసులకు అప్పగించడంతో వారి వద్ద నుంచి రెండు ఫిషింగ్ బోట్లు, చేపలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు ఆదివారం వెల్లడిస్తామని సిఐ తెలిపారు.

వరకట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అదనపు వరకట్నం వేధింపులపై అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపిన వివరాలివి.. టేకి గ్రామానికి చెందిన నులుకుర్తి గౌరీ అలియాస్ గ్రేసికి కర్ణాటక రాష్ట్రం ముస్తూర్ క్యాంపునకు చెందిన నులుకుర్తి ఆనందరావుతో 2016లో వివాహం జరిగింది. వివాహ సమయంలో 4 తులాల బంగారం, రూ.5 లక్షలు నగదు కట్నంగా ఇచ్చారు. అదనపు కట్నం కోసం భర్త ఆనందరావు, అత్త రత్నం, మామ శ్రీనులు గ్రేసిని వేధిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ పెద్దల్లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నెల 31న భర్త ఆనందరావు, మామ శ్రీను,లు టేకి గ్రామం వచ్చి తన రెండవ కుమారుడిని కర్ణాటక రాష్ట్ర తీసుకు వెళ్లారని గ్రేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కాట్రేనికోన

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడంతో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి.. శుక్రవారం రాత్రి కాట్రేనికోన పంచాయతీ పరిధిలో జిల్లేలవారి పేటకు చెందిన నేలపాటి శ్రీను తన ఇంటిలో ఫ్రిజ్ పై కొవ్వొత్తి వెలిగించి నిద్రించాడు. కొవ్వొత్తి పూర్తిగా వెలిగిన తరువాత ఫ్రిజ్ కు మంటలు వ్యాపించాయి. దీనితో ఫ్రిజ్ నుంచి గ్యాస్ లీకవడంతో డాబా పాక్షికంగా దగ్ధమైంది. ఆ మంటలలో శ్రీను తీవ్ర గాయాల పాలయ్యాడు. శ్రీనును అమలాపురం కిమ్స్ కు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీను శనివారం మృతి చెందాడు. కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.


శిక్షణ ఇస్తున్న అధికారులు

రబీకి ప్రణాళికలు అవసరం

ప్రజాశక్తి-రౌతులపూడి

రబి సీజన్‌కు సంబంధించి ముందస్తు ప్రాణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రౌతులపూడిలో కొరుప్రోలు వరహాలబాబు వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయకునికి సంబంధించి కోటనందూరు, తొండంగి, శంఖవరం, రౌతులపూడి మండలాలకు సంబంధించి రైతులతో సమావేశం నిర్వహించారు. డైసూయిగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు విరివిగా తెలియజేసి ఎక్కువ మొత్తంలో రైతులు పకతి వ్యవసాయాము చేపట్టేలా దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. డి.వరలక్ష్మి. అనంత కుమార్. పి వీ వి సత్యనారాయణ ప్రకతి వ్యవసాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా ఉద్యోగుల వనభోజనాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యోగుల కార్తీక వనసమారాధన శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంఎల్ఎ ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ వన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగళ్ల దొరబాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, వైసిపి మండల అధ్యక్షుడు కందుల చిట్టిబాబు, కేతిన బాబి, ఒబిన్ని వీరబాబు, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, మద్దిపట్ల రామకృష్ణ, ఎంపిడిఒ రామన్, తహశీల్దారు చిన్నారావు, వైద్యాధికారి సౌమ్య, ఎఒ సద్గురుమూర్తి, ఎపిఎం సన్యాసిరావు, గ్రామకార్యదర్శులు, పాల్గొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ఎంఎల్ఎ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

ఆలోచనా విధానంలో మార్పు రావాలి

ప్రజాశక్తి-గండేపల్లి

సమస్య పట్ల మనిషి స్పందించే విధానాన్ని బట్టి పరిష్కారం ఉంటుందని, ఆలోచనా విధానాన్ని మారిస్తే సమస్య పరిష్కారం సులభం అవుతుందని ప్రఖ్యాత మానసిక వైద్యులు, బిసి.రాయ్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు. స్థానిక సూరంపాలెం ఆదిత్య కళాశాలలో జరిగిన స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ట్రెండ్స్, గురుస్పందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్థ ముఖ్యంగా ఆత్మహత్యలు లేని భారత దేశం కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. క్షణికావేశంలో ఎందరో తమ విలువైన జీవితాలను అర్థాంతరంగా ముగిస్తున్నారని, ఇది విచారకరమన్నారు. అధిక ఒత్తిడికి లోనవుతున్న వారే ఇలా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి ఆలోచనా ధోరణిని మారిస్తే ఆత్మహత్య భావాన్ని తొలగించవచ్చన్నారు. ఏయే కారణాల ద్వారా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో ఆయన వివరించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్, మాజీ ఎంఎల్‌సి డాక్టర్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ విలువైన జీవితాన్ని అర్థాంతరంగా ముగించద్దని, సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలన్నారు. స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి తాను ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా సమాజంలో కలవర పెడుతున్న ఆత్మహత్యల అంశాన్నే ముఖ్యంగా ఎంచుకున్నామని, ఓటమి పాలైన వ్యక్తి నిరాశతో కుంగిపోకుండా స్ఫూర్తిని పొంది తమ లక్ష్యాన్ని సాధించేలా చేయాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న గురువులను తమ యజ్ఞంలో పాలు పంచుకునేలా చేయాలనే లక్ష్యంతో టీచర్స్ రిలేషన్‌షిప్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషన్ డెవలప్‌మెంట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ భావాలున్న టీచర్లను గురుస్పందన పేరుతో గౌరవిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో విలువలతో కూడిన ఉత్తమ భావాలను ఉపాధ్యాయులు మాత్రమే పెంచగలరన్నారు. అటువంటి ఉపాధ్యాయులకు సత్కరించడం ముదావహమన్నారు. సభాధ్యక్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ కార్యక్రమంనిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణ, రాజమహేంద్రవరం జైళ్ల శాఖ సూపరింటెండెంట్ ఎస్.రాజారావు ఉపాధ్యాయులకు గురుస్పందన పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు, ఎస్ఇఐఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జానకిరామ్, జి.రాజేశ్వరరావు, వై.కాశీవిశ్వం, చిరంజీవి, టివివి.సత్యనారాయణ, రాహుల్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కాకినాడలోని జెఎన్‌టియుకెలో బుధవారం నేస్తం ఫౌండేషన్ మహేంద్ర ఫైనాన్స్ సహకారంతో జెవివి యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. జరిగింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాహుల్, జెవివి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రోజు రోజుకు నాశనం అవుతున్న పర్యావరణాన్ని మొక్కలను నాటడం ద్వారా కాపాడాలని కోరారు. పర్యావరణానికి హాని చేసేటువంటి వాయువుల ఉద్గారాన్ని ప్రజలందరూ తగ్గించాలని, తద్వారా ఓజోన్ పొరను సంరక్షించాలని అన్నారు. నేస్తం ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ మీన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటినట్టు చెప్పారు. ప్రతి పౌరుడూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణా బాధ్యతను తీసుకోవాలన్నారు. అప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర ఫైనాన్స్ ఉద్యోగులు ప్రసాద్ రావు, వీరబాబు, వినోద్ కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, శివప్రసాద్, వేణుగోపాల్, జెవివి సభ్యులు మురళీ గుప్తా, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


దయాల్ చిత్రపటం వద్ద జోహార్లు అర్పిస్తున్న నేతలు

దయాళ్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరుకు చెందిన యుటిఎఫ్ మాజీ నేత, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, నామాల దయాళ్ సేవలు ఆదర్శనీయమని పలువురు అన్నారు. ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక యుటిఎఫ్ హోమ్ నందు ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం, మండల యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు ముందుగా దయాళ్ దంపతుల చిత్రపటానికి వివిధ సంఘాల నేతలు కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి, జోహార్లతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ పెన్షనర్స్ సంఘానికి, యుటిఎఫ్ సంఘానికి దయాళ్ లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈయన పదవీ కాలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డుతో పాటు ఎన్నో ప్రాంతీయ అవార్డులను పొంది యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగాను చేసి పలువురి మన్ననలు పొందారన్నారు. వత్తిలో చివరగా మండలంలోని నర్సిపూడి ప్రధాన పాఠశాల నందు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా చేస్తూ పదవి విరమణ పొందారన్నారు. అలాగే పెన్షనర్స్ సంఘంలో చేరి చివరి శ్వాస వరకు సంఘ సభ్యుల ఉన్నతికి కషి చేశారన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ నేతలు సిహెచ్.వెంకటేశ్వరరావు, జి.సత్యనారాయణ , సత్తిపండు, యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి -మండపేట


ఉపాధ్యాయులను సత్కరిస్తున్నశేషారెడ్డి తదితరులు

తూర్పుగోదావరి జిల్లా సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులను శనివారం సత్కరించారు. స్పందన 'ఈదా' ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ రిలేషన్ షిప్ ఇన్ ఎడ్యుకేషన్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ట్రెండ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి సేవాలందిస్తూ జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలుగా సామాజిక సేవలు అందిస్తున్న మండపేటకు చెందిన ఉపాధ్యాయులు గండి స్వామి ప్రసాద్, పడాల రామచంద్రారెడ్డి, బొమ్మిడి రాజేంద్రలను ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి, ఆదిత్య విద్యా సంస్థలు ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డిలు సత్కరించి మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, జనవిజ్ఞాన వేదిక కోనసీమ జిల్లా అధ్యక్షులు జె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, యుటిఎఫ్ .రాష్ట్ర కౌన్సెలర్ కె.గోపాలకష్ణ రెడ్డి, మండపేట శాఖ అధ్యక్షుడు కె.సూర్య ప్రకాష్, కార్యదర్శి ఎమ్.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం అంగర శాఖ గ్రంథాలయంలో ఈనెల 14నుంచి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు గ్రంథాలయాధికారి డి.శివ కుమారి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో భాగంగా .14న వందన సమర్పణతో వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15న పుస్తక ప్రదర్శన,16న వ్యాసరచన పోటీలు, 17న పాఠకులను చేర్పించడం, 18న ఉద్యమకారులపై పాఠకులకు వివరించడం, 19న మహిళా దినోత్సవం, 20న విజేతలకు బహుమతి ప్రదానంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగుస్తాయన్నారు. గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది సతీష్, మల్లేష్, గ్రంథాలయ పాలకురాలు శివకుమారి పోస్టర్ ఆవిష్కరించారు. **కాట్రేనికోన** ఈనెల 14 నుంచి 20 వరకు జరగనున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కందికుప్ప శాఖా గ్రంథాలయాధికారి వి.శ్రీహరిరావు పిలుపునిచ్చారు.

గ్యాస్ బండపై అదనపు ఛార్జీల వసూలు

తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -రామచంద్రపురం

ఒకవైపు సామాన్యుడు భరించలేనంత ధర గ్యాస్ సిలిండర్ పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతుండగా అదనపు చార్జీలు ప్రతి సిలిండర్ కి రూ.70 వసూలు చేయడంపై ఎంపిపి అంబటి భవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2012లో రూ.414 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రతి ఏట పెరుగుతూ నేడు రూ.1100 కు చేరుకుందన్నారు. అయితే వినియోగదారుడు రవాణా చార్జీలు అందులో కలిపి చెల్లిస్తుండగా మళ్లీ డెలివరీ బాయ్ కు అదనంగా రూ.70 లు డెలివరీ చార్జీలు కింద వసూలు చేస్తున్నారని వినియోగదారుడు రెండుసార్లు డెలివరీ చార్జీలు చెల్లించవలసి వస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని 20 కి.మీ లోపు డెలివరీ చార్జీలు తీసుకోరాదని నిబంధనలకు విరుద్ధంగా అదనపు వసూలు నిలిపివేయాలని ఆమె రామచంద్రపురం తాసిల్దార్ పి.తేజేశ్వర్ రావుకు ఫిర్యాదు చేసినటు విలేకరులకు తెలిపారు. చార్జీలు వసూళ్ల వెంటనే నిలిపివేయాలని ఆమె కోరారు.

సచివాలయ ఉద్యోగుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కాట్రేనికోన

కాట్రేనికోన సచివాలయ ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం అందజేశారు. కొత్తపేట పంచాయతీ అరుంధతి పేటకు చెందిన చిర్రా ప్రకాశరావు రాజమహేంద్రవరంలో వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తు పక్షవాతానికి గురయ్యాడు. రెండు కాళ్లు చచ్చిబడిపోయాయి. కాట్రేనికోన సచివాలయ ఉద్యోగులంతా కలిసి రూ.35 వేలు సమకూర్చారు. కాట్రేనికోన ఎంపిడిఒ కామేశ్వరరావు చేతులు మీదుగా శనివారం ప్రకాష్‌కు అందజేశారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వేర్వేరు చోట్ల ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ శనివారం అవగాహనర్యాలీలు నిర్వహించారు.

ఉప్పలగుప్తం భీమనపల్లి, ఎస్.యానాం పిహెచ్‌సిల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీలను గ్రామాల్లో నిర్వహించారు. వైద్యాధికారులు దివ్య, ప్రసన్న, ఎంఎం.శిరీష, బిఎల్ సుధలు 0-5 సత్సరముల పిల్లల్లో వచ్చేశ్వాస కోశ వ్యాధుల పై అవగాహన కల్పించారు. పుట్టిన 6 వారాలకు, 0-14 వారాలకు, 0-9 నెలలకు న్యూమోనియా వ్యాధి రాకుండా పిసివి ఇంజక్షన్ చేయించాలన్నారు. ఈ వాక్సిన్ అన్ని పిహెచ్‌సిల్లో అందుబాటులో ఉంటుం దని చెప్పారు. ఆరోగ్య విస్తరణాధికారులు విప్పర్తి వరప్రసాద్, సిబ్బంది, ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** కె.ముంజవరం శివారు కతారులంక నందు నాగుల్లంక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగుల్లంక వైద్యాధికారి కె.సుబ్బరాజు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలు అందరికీ నిమోనియా సోకే అవకాశం ఉందని వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి నిరోధకానికి ముందస్తుగా పిసివి ఇంజక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా 40 మందికి చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.గణేష్, సిహెచ్ఒ ఎమ్.రవికుమార్, దుర్గాబాయి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** చిన్నారుల్లో అధికంగా వ్యాప్తి చెందే న్యుమోనియా వ్యాధిపై జాగ్రత్తగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఆర్.సుదర్శన్ బాబు, డాక్టర్ పి.భవాని శంకర్ అన్నారు. శనివారం పెదపళ్ళ పిహెచ్‌సి పరిధిలో న్యుమోనియా లక్షణాల గుర్తింపు కోసం వారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజు అక్కుల, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు 'కోనసీమ' నుంచి ఇద్దరి ఎంపిక

ప్రజాశక్తి -మండపేట

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలుతో పాటు గ్రామాభివద్ధికి విశేష కషి చేసిన ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, గ్రామ కార్యదర్శి ఉండమట్ల వీర్రాజులు కేంద్రప్రభుత్వం నిర్వహించే జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురిని ఈ సదస్సుకు ఎంపిక చేయగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఏడిద గ్రామం ఎంపికైంది. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సుస్థిరమైన అభివద్ధి ప్రగతి లక్ష్యాల సాధనలో భాగంగా పేదరికం లేని గ్రామ పంచాయతీల స్థాపన ధ్యేయంగా ఈ సదస్సు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఉపాధి హామీ పథకం నేషనల్ కాన్ఫరెన్స్ పేరిట నిర్వహించే ఈ సదస్సుకు రాష్ట్రం నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. మండపేట మండలం ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, కార్యదర్శి ఉండమట్ల వీర్రాజులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా జెడ్‌పిచైర్మన్ కావూరి శ్రీనివాస్, అదే జిల్లాకు చెందిన సిఇఒ కెవిఎస్ఆర్.రవి కుమారులు ఎంపిక అయ్యారు. కష్ణాజిల్లా సిఇఒ జి.శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా జెడ్‌పి చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం జిల్లా గొల్ల పంచాయతీ కార్యదర్శి కె.హేమలత, అనంతపురం వజ్రకరూర్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మౌలాలిలతోపాటు ఏడిద సర్పంచ్ కార్యదర్శులు పాల్గొననున్నారు. వీరు జాతీయ సదస్సుకు వెళ్లడం పట్ల ఎంపిడిఒ ఐదం రాజు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

వెంకన్న సన్నిధిలో మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం


స్వామివారి ఆలయంలో విశ్వరూప్

గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని రెండు నెలల తరువాత అమలాపురం వచ్చిన వచ్చిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ శనివారం వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్‌కు ఆలయ చైర్ పర్సన్ దూడల వీరీతదేవి ఫణి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి విశ్వరూప్ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు మంత్రికి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మంత్రి ఆలయంలో ఇటీవల చేసిన అభివద్ధి, అన్నదానం, ప్రసాదం పంపిణీపై మార్పుల కోసం ట్రస్ట్ బోర్డు సభ్యులను, చైర్మన్‌ను అభినందించారు.

పట్టణంలో తాగునీరు వృథా

ప్రజాశక్తి -మండపేట


వృథాగా పోతున్న తాగునీరు

పట్టణంలో పలుచోట్ల పైపులైన్ల లీకేజీల కారణంగా తాగునీరు వథాగా పోతోంది. స్థానిక కపిలేశ్వరపురం రోడ్డులో గ్రంథాలయం వద్ద ఉన్న పైపులైన్ దెబ్బతినడంతో సమారు పది రోజులుగా నీరు వథాగా డ్రైన్ లోకి పోతుందని దీంతో డ్రైనేజీ మురుగు నీరు, వ్యర్థాలు లోపలికిపోయి తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రజా ఆరోగ్యని దష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టి వథాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం

ఈ విషయంపై మున్సిపల్ ఎఇ సత్యనారాయణ వివరణ కోరగా ఆర్ అండ్ బి రోడ్డు క్రింద పైప్ లైన్ పగలడంతో తాగునీరు లీకేజ్ అవుతుందని సోమవారం ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి పైపునకు మరమ్మతులు చేపడతామన్నారు.